గురువారం 02-5-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 322, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## రిజర్వేషన్లను రద్దు కావు.. కానివ్వం

**నా ఫేక్ వీడియోను సర్క్ లేట్ చేశారు • కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు**



**ముందడుగు జాతీయం:**

దేశంలో బిజెపి పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపించడంపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. తమ పార్టీకి రిజర్వేషన్లను రద్దు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. హస్తం పార్టీ పన్నుతున్న కుట్రలను ముందు కుసాగనివ్వమని దుయ్యబట్టారు. ఎన్నికల నేపథ్యంలో చండీగఢ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అసత్యాన్ని బిగ్గరగా పునరావృతం చేస్తూ ప్రజలను నమ్మించడమే కాంగ్రెస్ ఫార్ములా. మరోసారి మోడీ గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని అబద్ధాలు చెబుతున్నారు. నా ఫేక్ వీడియోను సర్క్‌లేట్ చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ఏనాడు రిజర్వేషన్ల తొలగింపు గురించి ప్రస్తావించలేదు. రిజర్వేషన్లను రద్దు చేయం.. చేయనివ్వం'' అని అమిత్ షా పేర్కొన్నారు.




**ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ దేశ రాజధాని ఢిల్లీ**

వివరాలు 2లో

## కెసిఆర్ ప్రసంగంపై 48 గంటలు నిషేధం

**కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో ఆరోపణలు**



**ముందడుగు హైదరాబాద్:**

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. అభ్యంతరకర ప్రసంగాలు చేసినందుకు 48 గంటల పాటు ఎన్నికల ప్రచారం చేయకుండా నిషేధం విధించింది. సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంపై ఈసీ సీరియస్ అయ్యింది. దీంతో రెండు రోజులు పాటుగా కేసీఆర్ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించకూడదంటూ నోటసులు జారీ చేసింది. ఏప్రిల్ 5న సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. దీంతో తాము చెప్పని మాటలను చెప్పినట్లుగా కేసీఆర్ మాట్లాడడంపై కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఈసీ వివరణ కోరినా కేసీఆర్ రెస్పాండ్ కాలేదు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఈసీ.. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై రెండు రోజుల నిషేధం విధించింది. కాగా, ఈ బ్యాన్ అనేది బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు అమలులోకి రానున్నట్లు ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

## రిజర్వేషన్ల రద్దుకే 400 సీట్లు అడుగుతోంది

- అన్ని ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సిబిఐని వాడుతుంది
- బీజేపీ లక్ష్యంగా రేవంత్ తీవ్ర విమర్శలు



**ముందడుగు తెలంగాణ:**

రిజర్వేషన్ల అంశంపై బీజేపీ లక్ష్యంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రయత్నాలు చేసిందని, అందుకు అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. రాజ్యాంగాన్ని సమీక్షించాలని 2000లో ఓ గెజిట్ జారీ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మిగతా 2లో



**మెజారిటీ దిశగా ఇండియా కూటమి**

వివరాలు 3లో



**పెట్రోల్ నింపుతున్న రోబోలు**

వివరాలు 4లో

**డ్రై ఐస్ తిని మూడేళ్ల బాలుడు మృతి**

వివరాలు 2లో

ముందడుగు
గురువారం, 02-5-2024, హైదరాబాద్

# రిజర్వేషన్ల రద్దుకే 400 సీట్లు అడుగుతోంది

**మొదటిపేజీ తరువాయి**

వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్నపుడు.. రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ చేసిన ప్రసంగంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉందని పేర్కొన్నారు. పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ భావిస్తోందని తెలిపారు. తాను చేసిన వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలకు ఉందని చెప్పారు. ఎన్నికల్లో గెల వడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఈడీ, సీబీఐ, ఢిల్లీ పోలీసులను వాడుకుంటోందని మండిపడ్డారు. కులం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం సరైంది కాదని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎమ్‌జీ వైద్య.. 2015లో పత్రికల్లో వ్యాసాలు రాశారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎమ్‌జీ వైద్య రాసినట్టుగానే.. 2025 నాటికి దేశంలో రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని బీజేపీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే పార్ల మెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని.. రిజర్వేషన్ల రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలని అడుగుతోందని చెప్పారు. భారతదేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీలకు సమాన త్వం, హక్కులు లేని దేశం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాసినట్లు గుర్తు చేశారు. దళితులకు దురదృష్టవ శాత్తు సమాన హక్కులు ఇచ్చారని ఆయన రాశారని పేర్కొన్నారు. 10 ఏళ్ల తర్వాత రిజర్వేషన్లు తొలగించాలని సూచించారని.. ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రిజర్వేషన్లు రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడి నట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

# ఉత్తర తెలంగాణలో మండుతున్న ఎండలు

- కొన్ని జిల్లాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి
- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాలులు




**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణ ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. తెలంగాణలో ఎండల తీవ్ర కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాలుల నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుంచి 3:00 గంటల మధ్య ఎండలో బయటికి రాకుండా ఉండాలని తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలకు దూరంగా ఉండాలని డిపార్ట్‌మెంట్ ప్రజలను కోరింది. ఎందుకంటే అవి ఎక్కువ శరీర ద్రవాలను కోల్పోవటానికి లేదా కడుపు తిమ్మిరికి కారణం కావచ్చు. శిశువులు, చిన్నపిల్లలు, ఆరుబయట పనిచేసే వ్యక్తులు, గర్భిణీ స్త్రీలు, మానసిక వ్యాధులు లేదా శారీరకంగా అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వడ దెబ్బ తగలకుండా చూసుకోవాలని చెబుతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మే 5 వరకు వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. మే 2న ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ దేశ రాజధాని ఢిల్లీ

- 100 పాఠశాలలకు బాంబు బెదిరింపులు
- నకిలీ బెదిరింపులే అంటున్న హోం శాఖ

**ముందడుగు ఢిల్లీ**




దేశ రాజధాని ఢిల్లీ బాంబు బెదిరింపులతో ఒక్కసారి ఉలిక్కిపడింది. బుధవారం ఉదయం ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలోని పలు స్కూళ్లకు బెదిరింపు మెయిల్ వచ్చింది. అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలను ఖాళీ చేయించాయి. పోలీసులు వెంటనే ఆయా స్కూళ్లకు వెళ్లి బాంబ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. నే ఆపి విద్యార్థులను ఇంటికి పంపించారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు ఆయా స్కూళ్లకు చేరుకుని పిల్లలను తీసుకెళ్లారు.

**నకిలీ బెదిరింపులే..: హోంశాఖ**

ఢిల్లీలోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్ కుంజ్, సాకేత్ స్కూళ్లకు తొలుత ఈ బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితో పాటు నోయిడాలోని దాదాపు 100 పాఠశాలలకు బెదిరింపు ఈమెయిల్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని స్కూళ్లలో ఈ రోజు పరీక్షలు జరుగుతున్నాయి. బెదిరింపుల నేపథ్యంలో వాటిని మధ్యలో ఒకే సమయంలో ఇన్ని స్కూళ్లకు బెదిరింపులు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై స్పందించింది. "ఈ బెదిరింపు మెయిల్స్ నకిలీ మాదిరిగానే కన్పిస్తున్నాయి. ప్రజలెవరూ కంగారుపడొద్దు. పోలీసులు, భద్రతా ఏజెన్సీలు తనిఖీలు చేపడుతున్నాయి" అని హోంశాఖ అధికారి వెల్లడించారు.



# పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం చేసిన హోంగార్డు

**స్టేషన్ బీరువాలో రూ.5.63లక్షలు స్వాహా**

**ముందడుగు కర్నూలు:**

ప్రజలకు రక్షణగా ఉంటూ, ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం జరిగింది. అదే పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తోన్న వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. ఈ ఘటన కర్నూలు జిల్లా ఆదోనీ పట్టణంలో జరిగింది. పట్టణ రెండో పోలీసు స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన నగదును బీరువా లాకర్లో భద్రపరుస్తుంటారు. ఆ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు మనోజ్.. పోలీసు అధికారులతో సన్నిహితంగా ఉండేవాడు. దీంతో బీరువా తాళాలు అతడికి ఇచ్చి ఫైల్స్ తీసుకురమ్మని చెప్పేవారు. ఈ క్రమంలో బీరువాలో ఉంచిన నగదును చూసిన మనోజ్.. అందులోని రూ.5.63లక్షలు కాజేశాడు. ఈ విషయం గుర్తించిన పోలీసులు హోంగార్డుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టాలి

- ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు
- ఈసీని ఆదేశించాలని కోరిన న్యాయవాదుల బృందం

**ముందడుగు ఢిల్లీ:**




దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా సహా పలువురి నకిలీ వీడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై తాజాగా ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఈ డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టేలా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాదుల బృందం ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. సామాజిక మాధ్యమ వేదికలకు గ్రీవెన్స్ అధికారులు ఉన్నారని, పిటిషనర్లు వారిని సంప్రదించారా? అని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. "మేం చేయగలిగిందంతా చేశాం. గ్రీవెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తే రెస్పాన్స్ సమయం 24 నుంచి 48 గంటల మధ్య ఉంది. వారు చర్యలు తీసుకుని, ఆ వీడియోలను తొలగించేలోగా జరగాల్సిన నష్టం జరుగుతుంది" అని కోర్టుకు తెలిపారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామన్న ధర్మాసనం.. పిటిషన్‌పై గురువారం విచారణ జరుపుతామని వెల్లడించింది.

ముందడుగు
గురువారం, 02-5-2024, హైదరాబాద్

# మెజారిటీ దిశగా ఇండియా కూటమి

- నిరుత్సాహానికి గురవుతున్న మోడీ
- ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ర్యాలీలో ఖర్గే

**ముందడుగు ఛత్తీస్‌గఢ్:**



దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి మెజారిటీ దిశగా దూసుకెళ్తోందని పసిగట్టిన ప్రధాని నరేంద్ర మోడీ నిరుత్సాహానికి గురవుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. అందుకే మంగళ సూత్రం, ముస్లింలు అంటూ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లోని జాంజ్‌గిర్‌చంపా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడారు. 'మేం మెజారిటీ దిశగా అడుగులు వేస్తున్నాం. అందుకే మోడీ మంగళసూత్రం, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు. ప్రజల సంపదను దొంగిలించి ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి ఇస్తామని అంటున్నారు. పేదలకు ఎప్పుడూ ఎక్కువ మందే పిల్లలు ఉంటారు. పేదల వద్ద సంపద లేదు కాబట్టే అధిక సంతాన్ని కలిగి ఉంటారు. కానీ మీరు (ప్రధానమంత్రి మోదీని ఉద్దేశిస్తూ) ముస్లింల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు..? ముస్లింలకు మాత్రమే ఎక్కువ మంది సంతానం ఉంటారా..? ముస్లింలు కూడా ఈ దేశానికి చెందినవారే. నాకూ ఐదుగురు సంతానం. నా తండ్రికి నేను ఒక్కడినే. గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో అమ్మ, చెల్లి, మరో బంధువు చనిపోయారు. మోడీ ప్రకటనలతో తప్పుదారి పట్టొద్దు. అందరినీ కలుపుకుని వెళితేనే దేశాన్ని అభివృద్ధి చేయగలం' అని ఖర్గే అన్నారు.

# భర్తకు విడాకులిచ్చిన బిడ్డకు మేళతాళాలతో స్వాగతం

## బిడ్డ చేసిన పనికి తండ్రి అభినందనలు

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

అత్తగారి ఇంట్లో వేధింపులకు తట్టుకోలేక భర్తతో విడాకులు తీసుకుంది. బిడ్డ చేసిన పనికి ఆమె తండ్రి కూడా మెచ్చుకున్నాడు. అంతేకాదు ఆమెను మేళతాళాలతో ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్‌కుమార్ అనే ఓ వ్యక్తి ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న తన కుమార్తె ఉర్వి (36) ని 2016లో ఢిల్లీకే చెందిన కంప్యూటర్ ఇంజినీర్‌కు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. కొన్ని రోజులు బాగానే ఉర్వి అత్తింటివాళ్లు ఆ తర్వాత వరకట్నం కోసం వేధించడం మొదలుపెట్టారు. గత ఎనిమిదేళ్లుగా వాళ్లలో ఎలాంటి మార్పు రాకపోతే వేధింపులు అంతకంతకే పెరిగిపోయాయి. దాంతో ఆమె కోర్టును ఆశ్రయించింది. గత ఫిబ్రవరి 28న కోర్టు తీర్పు వెలువడింది. ఆమె అభ్యర్థన మేరకు న్యాయస్థానం విడాకులు మంజూరు చేసింది.




దాంతో ఉర్వి తండ్రి ఆమెను అత్తవారి ఇంటి నుంచి బ్యాండ్ బాజాలతో, మేళతాళాలతో ఊరేగింపుగా పుట్టింటికి తీసుకెళ్లాడు.

'మేము మా కూతురిని పెళ్లిచేసి అత్తారింటికి ఎలా పంపామో అలాగే పుట్టింటికి తెచ్చుకున్నాం. విడాకులతో మా కుమార్తె, మనవరాలు నిరాశలో ఉండిపోకూడదని, నేటి నుంచి వాళ్లు సంతోషంగా కొత్త జీవితం ప్రారంభించాలని ఈవిధంగా చేశాం' అని అనిల్ కుమార్ తెలిపారు. కాగా, తన జీవితంలో మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే ముందు కొంత సమయం తీసుకుంటానని ఉర్వి చెప్పారు. ఉర్విని ఆమె తండ్రి మేళతాళాలతో తీసుకొచ్చిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. కష్ట సమయంలో కూతురుకు తోడుగా నిలిచిన ఆ తండ్రిని నెటిజన్‌లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. గతంలోనూ జార్ఖండ్‌కు చెందిన ఓ వ్యక్తి విడాకులు తీసుకున్న తన కూతురిని ఇలాగే మేళతాళాలు, బాణసంచా సందడితో పుట్టింటికి ఆహ్వానించారు.

# డ్రై ఐస్ తిని మూడేళ్ల బాలుడు మృతి

## వివాహ వేడుకలో ఉపయోగించిన డ్రై ఐస్



**ముందడుగు చత్తీస్‌గఢ్:**

వివాహ వేడుకలో ఓ మూడేళ్ల బాలుడు ఐస్‌గా భావించి డ్రై ఐస్ తినడంతో మృతి చెందిన ఘటన చత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌నంద్‌గావ్ ప్రాంతంలో జరిగిన వివాహానికి మూడేళ్ల పిల్లాడు ఖుశాంత్ సాహు తన కుటుంబంతో కలిసివెళ్లాడు. వివాహ వేడుకలో స్పెషల్ ఎఫెక్ట్స్ కోసం నిర్వాహకులు డ్రై ఐస్ ను ఉపయోగించారు. ఐస్‌గా భావించిన ఓ చిన్నారి దానిని తిన్నాడు. అనంతరం బాలుడు అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు అతన్ని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చిన్నారి మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. డ్రై ఐస్‌ను మౌత్ ఫ్రెష్‌నర్‌గా భావించి తినడం వల్ల ఐదుగురు వ్యక్తులు ఆసుపత్రి పాలైన ఘటన ఇటీవల గురుగ్రామ్‌లోని ఓ కేఫ్‌లో చోటుచేసుకుంది. బాధితులు నోట్లో మంటతో రక్తపు వాంతులు చేసుకున్నారు.



# చేపలు వ్యాపారస్తులు ఎన్నికల బరిలో

## భర్త ఎంపీకి, భార్య ఎమ్మెల్యేగా పోటీ

**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**

ఎన్నికల్లో ఎవరైనా పోటీ చెయొచ్చు. మన ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది. అలాంటిది చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దంపతులు ఎన్నికల బరిలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. పోలాకి మండలం యాట్ల బసివలస గ్రామానికి చెందిన కాయ దుర్గారావు, ఆయన భార్య కామేశ్వరి నరసన్నపేటలోని పెద్దపేట సమీపంలో చేపలు విక్రయిస్తుంటారు. దాదాపు 10 కి.మీ. దూరం నుంచి నరసన్నపేటకు వచ్చి చేపలు అమ్ముకునే వీరికి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆలోచన వచ్చింది. ప్రస్తుతం వేట నిలిచిపోవడంతో వారి వ్యాపారానికి కూడా విరామం వచ్చింది. దీంతో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి భర్త, నరసన్నపేట అసెంబ్లీ నుంచి భార్య పోటీకి దిగారు. పేదరికంలో ఉన్న తాము డీపట్టా భూముల సమస్యపై 2020 నుంచి తిరుగుతున్నా ప్రయోజనం లేకపోయిందని, అందుకే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని దుర్గారావు వివరించారు.

# ఐకానిక్ బ్రాండ్ గ్లూకాన్‌డి ఆక్టివేటర్ల విస్తరణ





**ముందడుగు హైదరాబాద్:**

సైన్స్ ఆధారిత ఎఫ్ఎంసీజీ కంపెనీ జైడస్ వెల్‌నెస్, గ్లూకాన్ పైలట్ లాంచ్‌తో ఎలక్ట్రోలైట్ ఎనర్జీ రెడీ టుడ్రింక్ (ఆర్‌టిడి) పానీయాల విభాగంలో తన ఐకానిక్ బ్రాండ్ గ్లూకాన్‌డి ఆక్టివేటర్లను విస్తరించనున్నట్లు ప్రకటించింది. వినియోగదారుల తీవ్రమైన వేగవంతమైన జీవన శైలి ప్రయాణాల వల్ల రెడీ టూ డ్రింక్ (ఆర్టీడీ) పానీలయాలకు డిమాండ్ పెరుగుతోంది.

జైడస్ వెల్‌నెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తరుణ్ అరోరా ఈ ప్రొడక్ట్ లాంచ్ గురించి మాట్లాడుతూ, "రాబోయే 3, 5 సంవత్సరాల్లో మా అమ్మకాలను రెట్టింపు చేయాలని మేము ప్లాన్ చేస్తున్నందున, వినియోగదారులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ప్రపంచవ్యాప్తంగా మా వెల్‌నెస్ ఆఫర్‌లను వేగంగా విస్తరిస్తున్నాము. గ్లూకాన్‌డి యాక్టివర్‌ల పైలట్ ప్రారంభం గ్లూకాన్‌డికి స్పష్టమైన మార్గం. ఇది దశాబ్దాలుగా 'ఎనర్జీ ఆఫ్ ఇండియా'కి పర్యాయ పదంగా మారింది. ఇది కేటగిరీ లీడర్‌గానూ ఎదిగింది. దీనివల్ల వినియోగదారులు తక్షణ శక్తి అవసరాన్ని మెరుగ్గా అర్థం చేసుకుంటారు. ఆర్&డీలో మా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ప్రయాణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే పానీయాన్ని అందించడానికి ప్రత్యేకంగా మాకు స్థానం కల్పిస్తుంది." అని ఆయన చెప్పారు.

ముందడుగు
గురువారం, 02-5-2024, హైదరాబాద్



# పెట్రోల్ నింపుతున్న రోబోలు

- ప్రయోగాత్మకంగా ఏఐ టెక్నాలజీ
- ఓపికగా పనిచేస్తున్నాయంటున్న అధికారులు

టెక్నాలజీతో మనిషి పరుగులు పెడుతున్నాడు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత సులువుగా, మనిషితో సంబంధం లేకుండా పనులు పూర్తి చేసుకునేలా మార్గం సుగమం చేసుకుంటున్నాడు. ఇందుకు అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ చేసిన కొత్త ఆలోచన అందరిని ఆకట్టుకుంటుంది. వాహనాల్లో వేగంగా ఇంధనం నింపే సామర్థ్యం గల రోబోలను ప్రవేశపెట్టింది. పెట్రోల్ పంపులు ఉద్యోగుల స్థానంలో రోబోటిక్ చేతులతో వాహనాలను ఇంధనంతో నింపుతాయి. ఈ AIఆధారిత రోబోటిక్ టెక్నాలజీ ప్రస్తుతం అబుదాబిలోని అల్ రీమ్‌లో ప్రయోగాత్మకంగా అమలు చేయబడుతోంది.

### ఫస్ట్ రోబోటిక్ మెషిన్..

ఈ ఏడాది చివరి నాటికి మరిన్ని పంపులు రోబోటిక్ టెక్నాలజీతో ఓపికగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు. వాహనం ఇంధనం నింపడాన్ని మరింత సమర్థవంతంగా చేయడానికి ADNOC యొక్క పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ సాంకేతికత అభివృద్ధి చేయబడింది. పంపుల వద్ద కస్టమర్ నిరీక్షణ సమయాన్ని తగ్గించడానికి మరియు సిబ్బంది పనిని సులభతరం చేయడానికి రోబోట్‌లు సహాయపడతాయి.

### సాంకేతిక పరిజ్ఞానంతో..

పరీక్ష దశను విజయవంతంగా పూర్తి చేసి ఆమోదం పొందిన మొదటి సాంకేతికత ADNOC. వాహనాల్లోని ఇంధన స్థాయిని గుర్తించడం ద్వారా రోబోలు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో ఇంధనాన్ని నింపగలుగుతాయి. ఇంధనం నింపుకోవాల్సిన వినియోగదారులు తమ వాహనాలతో పంపు వద్దకు చేరుకుని, మొబైల్ యాప్ లేదా పంపు వద్ద డిజిటల్ స్క్రీన్ ద్వారా అవసరమైన ఇంధనాన్ని ఎంచుకోవాలి.

### సెన్సార్ తో పని చేసేవి..

అప్పుడు రోబోట్‌లలోని సెన్సార్‌లు వాహనం యొక్క పార్కింగ్‌ను స్వయంచాలకంగా పసిగట్టాయి మరియు దాని ఇంధన నాజిల్ వాహనం ట్యాంక్ వరకు విస్తరించి ఉంటుంది. నాజిల్ ట్యాంక్ వైపు ఉందని సెన్సార్లు నిర్ధారించిన తర్వాత, వాహనం ఇంధనం నింపడం ప్రారంభిస్తుంది. ఇంధనం నింపడం యొక్క భద్రత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించడానికి ప్రత్యేక సెన్సార్లు మరియు కెమెరాలు వ్యవస్థాపించబడతాయి. ఇంధనం నింపిన తర్వాత, రోబోట్ చేతులు స్వయంచాలకంగా వెనుకకు కదులుతాయి.

# గడప గడపకు జెడీ లక్ష్మినారాయణ ప్రచారం

- ఓటర్లతో ముఖాముఖీ సంభాషణ
- ఉత్తర విశాఖలో జై భారత్ పార్టీకి విశేష స్పందన




**ముందడుగు విశాఖపట్నం:** రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ కూడా రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టేసి, వారి స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లే ఉందని జై భారత్ అధ్యక్షుడు ఉత్తర విశాఖ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ సిబిఐ జెడీ లక్ష్మినారాయణ అన్నారు. బుధవారం సీతమ్మ ధారలోని ఆక్సిజన్ టవర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అపార్ట్మెంటులోని ప్రజలతో ముఖాముఖీ కలుస్తూ జై భారత్ ఎందుకు పోటీ చేస్తుందో వివరించారు. అక్కడి నుంచి అక్కయ్యపాలెంలోని పలు ప్రాంతాల అపార్టుమెంటులలో ప్రజలను నేరుగా కలిశారు.

### మంచి మార్పు కోసం ఓటెయ్యండి

మంచి రాజకీయాల కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం మార్పుకు శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వలేదు, విభజన హామీ లేదు, స్టీల్ ప్లాంట్ ప్రత్యేక హోదాపై ఎవరికి పట్టింపు లేదు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఏం చేశాయనేది మాత్రం ఎవరిదగ్గర సమాధానం లేదు. అందుకే ఒక మార్పు దిశగా జై భారత్ పార్టీ అడుగులు వేస్తోంది. మా అడుగులు నిరంతరం కొనసాగుతాయి అన్నారు.

### భిన్నంగా జై భారత్ మేనిఫెస్టో

మిగతా పార్టీల మేనిఫెస్టోల కంటే మా పార్టీ మేనిఫెస్టో భిన్నంగా ఉంటుంది. ఉపాధి, సంపద సృష్టి, సంక్షేమం అంతేకాని ప్రజలకు ఉచితాలనేవి జై భారత్ పార్టీ ఎక్కడ కూడా మాట్లాడలేదు. ఎందుకంటే రాష్ట్రం ఇప్పటికే 11లక్షల కోట్ల అప్పుల్లో ఉందని తెలుస్తోంది. వైకాపా, టిడిపి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ స్టాంపు పేపర్ మీద ప్రజలకు రాసి ఇవ్వండి. రుణమాఫీ చేయలేదు, మద్యపాన నిషేధం చేయలేదు.





# తెలియని వ్యక్తుల నుంచి మెసేజ్‌లు రావు

## కొత్త భద్రతా ఫీచర్‌పై వాట్సప్ కసరత్తు

**ముందడుగు బిజినెస్:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ యూజర్ల భద్రతను పెంచడంలో భాగంగా ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్ ఎక్కువైన తరుణంలో 'సైలెన్స్ అన్‌నోన్ కాలర్స్' ఫీచర్‌ను గతేడాదిలో తీసుకొచ్చింది. స్పామ్ కాల్స్ పెరిగిన సమయంలో వాటిని అరికట్టడంలో భాగంగా లక్షలాది మంది భారతీయ ఖాతాలను నిషేధించిన వాట్సప్.. తాజాగా తెలియని వ్యక్తుల నుంచి మెసేజ్ రాకుండా ఆపేందుకు కొత్త భద్రతా ఫీచర్‌పై కసరత్తు చేస్తోంది. ఫోన్ నంబర్ ఉంటే చాలు వాట్సప్‌లో సులభంగా మెసేజ్ చేసేయొచ్చు. ఇలా ఉద్యోగాలు, పెట్టుబడులంటూ తెలియని వ్యక్తులు అందించే సమాచారంతో చిక్కుల్లో పడిన ఘటనల గురించి విన్నాం. ఈతరహా మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు వాట్సప్ కొత్త ఫీచర్‌ని తీసుకురానుంది. అపరిచితుల నుంచి సందేశాలు రాకుండా ఆ వాట్సప్ అకౌంట్‌ను తాత్కాలికంగా అడ్డుకోవచ్చన్నా ట. ఒకవేళ చాట్ చేయడానికి ప్రయత్నిస్తే 'మీ ఖాతా తాత్కాలికంగా రెస్ట్రిక్ట్ అయింది' అంటూ ఓ పాప్‌ఆప్ బాక్స్ కనిపిస్తుంది. వాట్సప్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి, స్పామ్ ఖాతాలను రెస్ట్రిక్ట్ చేసేందుకు ఈ ఫీచర్ సాయపడనుంది. స్కామర్‌లు, ఇతర మోసాలకు పాల్పడే ఖాతాలకు ఇదో హెచ్చరిక లాంటిదని వాట్సప్ సమాచారాన్ని అందించే వాబీటా ఇన్ఫో పేర్కొంది. అయితే ఎంతసేపు ఖాతాలను అడ్డుకోవచ్చు? పూర్తిగా అడ్డుకోవచ్చా? లాంటి విషయాలు తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ సదుపాయాన్ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలో ఉంది.